TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 342 | శనివారం 19-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## సీఎం రేవంత్, మంత్రులది ప్రజా పాలన

**బురద చల్లేది మాపైనా?: తూర్పు జగ్గారెడ్డి**

**హైదరాబాద్, జూలై 18:** సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులది ప్రజా పాలనైతే.. పదేళ్ల పాటు కేసీఆర్ చేసింది ఫామ్‌హౌస్ పాలనని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. ఆ పదేళ్లు కేసీఆర్ సచివాలయానికి రాలేదని, అలాగని ప్రజల మధ్యా తిరగలేదని విమర్శించారు. అలాగే ప్రజల సమస్యలు, రాష్ట్రాభివృద్ధికి నిధుల కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలిసిందీ లేదన్నారు. రాష్ట్రంలోని సమస్యల పరిష్కారం, రాష్ట్రాభివృద్ధికి నిధుల కోసం కేంద్ర ప్రభు త్వ పెద్దలను కలవడానికి సీఎం రేవంత్, మంత్రులు పదే పదే ఢిల్లీకి వెళుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్.. పదేళ్లు ఫామ్‌హౌస్ పాలన చేశాడు కాబట్టి.. సీఎం, మంత్రులు కూడా ఫామ్‌హౌసలో ఉండాలని వారు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాలు విడిపోయినప్పుడు నీళ్ల పంచాయితీ ఉండటం సహజమని, సమస్య పరిష్కారం కోసం కేంద్రం పిలిచింది కాబట్టే ఏపీ, తెలంగాణ సీఎంలు ఢిల్లీకివెళ్లారన్నారు.

## ఫాదర్ కొలంబో వైద్య కళాశాల గుర్తింపు రద్దు

**కళాశాలలో ఈ ఏడాది ప్రవేశాలను నిలిపివేసిన ఎన్ఎంసీ**

**హైదరాబాద్, జూలై 18:** వరంగల్ జిల్లాలోని ఫాదర్ కొలంబో వైద్య కళాశాల గుర్తింపును జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) రద్దు చేసి, కళాశాలలో ఈ ఏడాది ప్రవేశాలను నిలిపివేసింది. 150 సీట్లున్న ఆ కళాశాలకు రెండేళ్ల కిందటే ఎన్ఎంసీ అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం కళాశాలలో రెండు ఎంబీబీఎస్ బ్యాచుల విద్యార్థులున్నట్లు వైద్యవర్గాలు వెల్లడించాయి. కళాశాల గుర్తింపు రద్దు వెనుక గతంలో కళాశాలలో తనిఖీలకు వచ్చిన అధికారులకు యాజమాన్యం లంచం ఇచ్చిన కేసు ప్రభావం చూపిందని వైద్యవర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం 30 వరకు ప్రైవేటు వైద్య కళాశాలలున్నాయి. వాటిలో రెండు కళాశాలలు గత ఏడాది డీమ్డ్ యూనివర్సిటీగా మారాయి. ఫాదర్ కొలంబో కళాశాల గుర్తింపు రద్దుతో ఈ ఏడాది మిగిలిన 27 కళాశాలల్లోని సీట్లకే కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కౌన్సెలింగ్ నిర్వహించనుంది. వైద్య కళాశాలల్లో తనిఖీలకు వచ్చిన ఎన్ఎంసీ బృందాలకు లంచాలు ఇచ్చారన్న ఆరోపణలపై దేశవ్యాప్తంగా పలు వైద్య కళాశాలలు, మధ్యవర్తులు, ఎన్ఎంసీ అధికారులపై సీబీఐ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో కల్లు నిషేధిస్తే
# నగర దిగ్బంధనమే

**ప్రభుత్వానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక**

**కల్లును నిషేధిస్తే మద్యనిషేధానికి ఉద్యమం: గౌడ సంఘం**



**పంజాగుట్ట, జూలై18:** హైదరాబాద్‌లో కల్లును నిషేధిస్తే లక్షలాది మందితో నగరాన్ని దిగ్బంధం చేస్తామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లిక్కర్ మాఫియాకు తలొగ్గిన ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కల్లు గీత వృత్తిపై దాడి చేస్తోందని ఆరోపించారు. గౌడ సంఘాల నాయకులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 2004లో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లో కల్లు విక్రయాలను నిషేధించగా ఎంతోమంది గీత కార్మికులు రోడ్డున పడ్డారని శ్రీనివాసగౌడ్ తెలిపారు. కూకట్‌పల్లిలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, కార్పొరేటర్ ఆధ్వర్యంలో నడుస్తున్న కల్లు కాంపౌండ్‌లో కల్తీ కల్లు తాగి 11 మంది చనిపోయారన్నారు. ఆ కాంపౌండ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోకుండా ఓఆర్ఆర్ లోపల కల్లు అమ్మకాలు బంద్ చేస్తామని ప్రభుత్వం లీకేజీలు ఇస్తుందని మండిపడ్డారు. కల్తీకి తాము వ్యతిరేకమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఇక, కల్తీ పేరుతో ప్రభుత్వం తమ జాతిని అంతం చేయాలని చూస్తోందని గౌడ సంఘాల నాయకులు ఆరోపించారు. తమ సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై స్పందించకపోతే జాతి ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు.



# పదేళ్లూ నేనే..!

## పాలమూరు బిడ్డ సీఎంగా ఉండడం ఖాయం.. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**కొల్లాపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

**మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్, జూలై18** పాలమూరు బిడ్డనైన తాను పదేండ్ల వరకు సీఎంగా ఉండడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. "కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ప్రతిపక్షంలో కూర్చోవాలి. మేం చేసే మంచి పనుల గురించి చెబుతుంటే నువ్వు కుమిలి కుమిలి ఏడవాలి. అందుకే ఆయన్ను అసెంబ్లీకి పిలుస్తున్నాం" అని చెప్పారు. కేసీఆర్ కడుపులో మంట పెట్టుకొని కళ్లల్లో నీళ్లు కారుస్తున్నాడని, కడుపులో విషం ఉంటే ఆరోగ్య సమస్యలు వచ్చి ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుందని విమర్శించారు. కడుపులో విషం ఉంటే కోసి తీసివేస్తారని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోలులో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,52,635 మంది మహిళలకు రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం జరిగిన 'ప్రజా పాలన – ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ శాపగ్రస్తుడని, బావిలో దుంకినా.. పెట్రోల్ పోసుకొని అంటించుకున్నా తెలంగాణ అభివృద్ధిని ఆపలేరన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం నిరుద్యోగ యువకులు ప్రాణ త్యాగాలు చేశారని, రెండు లక్షల కొలువులు ఖాళీ ఉంటే కేసీఆర్ తన ఇంటినిండా కొలువులు ఇచ్చుకున్నాడే తప్ప నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు.

మిగతా 5లో...

## గోదావరిపై మీ కార్యాచరణ ఏంటి?

**ఎప్పుడూ కేంద్రాన్ని విమర్శించడమేనా**

**రేవంత్ రెడ్డికి కిషన్‌రెడ్డి ప్రశ్న**



**హైదరాబాద్, జులై 18** గోదావరి మిగులు జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ఏమిటో చెప్పాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. "మీ కంటే ఆరు నెలల తర్వాత చంద్రబాబు ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆయన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించారు. గడచిన రెండేళ్లలో మీరేం చేశారు" అని నిలదీశారు. "ఎంతసేపూ కిషన్‌రెడ్డి ఏం చేశారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏమిచ్చారు.. అంటూ పడికట్టు పదాలతో అబద్ధాలు వల్లె వేయడం తప్పితే రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నిర్మాణాత్మక చర్య కూడా చేపట్టలేదు" అని ఆయన దుయ్యబట్టారు. శుక్రవారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "బనకచర్లపై నేను ప్రధాని మోదీని కలుసుకున్నా. మూడుసార్లు జలశక్తి శాఖ మంత్రితో భేటీ అయ్యా. బనకచర్ల సమస్యకు పరిష్కారం చూపించాలని కోరాను.

మిగతా 5లో...

## హాస్య నటుడు.. ఫిష్ వెంకట్
# కన్నుమూత



హాస్య నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూశారు. ఎన్నో చిత్రాల్లో తనదైన శైలి హాస్యంతో టాలీవుడ్ ప్రేక్షకుల్ని అలరించిన ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వి.వి. వినాయక్ సినిమాల ద్వారా పాపులర్ అయిన అయన దాదాపు నాలుగేళ్లగా కిడ్నీల సమస్యతో బాధ పడుతు న్నారు. తన రెండు కిడ్నీలు దెబ్బతినడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. రెండు కిడ్నీలని మార్పిడి చేయాలని, ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉందని వైద్యులు చెప్పినట్లు ఇటీవల ఆయన కుమార్తె స్రవంతి తెలిపిన సంగతి తెలిసిందే! వైద్య సేవలకి ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నామనీ, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరారు. జెట్టి సినిమా హీరో కృష్ణ మానినేని వంటి వారు ఆర్థిక సాయం అందించారు. అయినా సర్జరీకి సరిపడ డబ్బు సమకూరలేదు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో శుక్రవారం రాత్రి ఫిష్ వెంకట్ తుది శ్వాస విడిచారు.

# మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారు

## భట్టి, పొంగులేటి, ఉత్తమ్ తన సీటుకు ఎసరుపెడతారని సీఎం రేవంత్ భావిస్తున్నారు

**మా ఫోన్లు సహా వేలాది ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి**

**దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షలకు రావాలి**

**నేను లోకేశ్‌ను కలవలేదు.. కలిస్తే తప్పేంటి?: కేటీఆర్**

**హౌలే, నికృష్టుడు, పెంటపురుగు, ఏం పీకావ్, మగాడివైతే రా.. అంటూ సీఎంపై పరుష పదజాలం**

**తెలంగాణలో చిల్లర పోలీసింగ్ నడుస్తోంది!**

**ఒక్కొక్కడిని ఏం చేయాలో రాసిపెడ్తున్నం: కేటీఆర్**



**మల్కాజ్‌గిరి, జూలై 18:** తన సీటుకు ఎవరు, ఎలా ఎసరుపెడతారోనని చెప్పి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌ల ఫోన్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో తమ ఫోన్లు సహా వేలాది ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని.. దీనిపై లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా? మగాడివైతే రా అని సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి 'హౌలే, నికృష్టుడు, పెంటపురుగు, ఏం పీకావ్, పిచ్చివాగుడు..' అంటూ పరుష పదజాలంతో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌ల పేరుతో రోత డైలాగులు చెప్పడంలో, బూతులు మాట్లాడటంలో ప్రసిద్ధుడని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి లాంటి నీచపు సీఎంను ఎప్పుడూ చూడలేదు. చిట్‌చాట్‌ల పేరుతో తప్పుడు లీకులు, సోషల్ మీడియాలో తప్పుడు తంబ్‌నెయిల్‌లు, అబద్ధపు, డైవర్షన్ రాజకీయాలతో 18 నెలల పాలన సాగించిన ఘనుడు. రేవంత్‌రెడ్డి నోటి నుంచి ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా–ఈ, కాళేశ్వరం, కేసీఆర్.. ఇలా నికృష్టపు మాటలు తప్ప మరేమీ రావు. ఆ మాటలు, స్పీచ్‌లను చూసి ప్రజలు మోసపోవద్దు. డ్రగ్స్ మనుషుల ప్రాణాలు ఎలా తీస్తాయో.. రేవంత్‌రెడ్డి మాటలు రాష్ట్ర ప్రజల ప్రశాంతతను, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. చిల్లర గాసిప్ వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానల్స్‌కే తప్ప ప్రజలకు రేవంత్‌రెడ్డితో దమ్మిడీ లాభం లేదు" అని వ్యాఖ్యానించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, రోశయ్య వంటివారు సీఎం పదవికి హుందాతనం తెచ్చారని, కానీ రేవంత్ నికృష్ట పాలన చేస్తున్నారని విమర్శించారు. అధికారం ఉందని ఇష్టమొచ్చినట్టు కేసులు పెట్టారని, కానీ లీకులివ్వడం తప్ప పీకేదేమీ లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "అధికారికంగా ఏమీ చెప్పకుండా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. గ్రాఫిక్స్‌తో నాన్సెన్స్ సృష్టిస్తున్నారు. కిట్టీపార్టీ ఆంటీలా గాసిప్స్ సృష్టిస్తున్నారు.

మిగతా 5లో...

## రేవంత్‌ను గద్దె దించి
# బీసీ వ్యక్తిని సీఎం చేయాలి

**బీసీ రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉంది: రాంచందర్‌రావు**



**మెదక్, జూలై 18:** కాంగ్రెస్ పార్టీకి బీసీలపై అంత ప్రేమ ఉంటే సీఎం రేవంత్‌ను గద్దె దించి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన మెదక్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మెదక్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగించారు. కేంద్ర క్యాబినెట్‌లో 23 మంది బీసీ మంత్రులు ఉన్నారని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికొదిలేసి ఢిల్లీకి చెక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

## బాలలకు రక్తపరీక్షలు..

**హైదరాబాద్, జూలై 18 :** రాష్ట్రంలోని అంగన్‌వాడీల్లోని చిన్నారులు, ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ రక్త పరీక్షలు చేయాలని సర్కారు నిర్ణయించింది. పిల్లలు వయసుకు తగిన ఎత్తు, బరువు పెరగడంలేదని, వారిలో ఎదుగుదల సరిగా ఉండడంలేదని పలు నివేదికలు పేర్కొంటున్న నేపథ్యంలో వారి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ చిన్నారుల నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు బాల, బాలికలందరికీ రక్త పరీక్షలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది.

# కుండపోత

## హైదరాబాద్‌లో భారీవర్షం.. నగరం అతలాకుతలం

**మల్కాజ్‌గిరి, జూలై 18:** కొద్దిరోజులుగా వచ్చీ రానట్లు పలకరించి పోతున్న వరుణుడు.. శుక్రవారం ఒక్కసారిగా విజృంభించాడు. ప్రత్యేకించి రాజధాని హైదరాబాద్ నగరాన్ని కుండపోతతో వణికించాడు. మధ్యాహ్నం 2.30 నుంచి రాత్రి 7గంటల వరకు నగరంలో వాన.. దంచికొట్టింది. మారేడ్‌పల్లి పికెట్‌లో అత్యధికంగా 11.4 సెంటీమీటర్లు, బోయిన్‌పల్లిలో 11.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కురిసిన అత్యధిక వర్షపాతం ఇదేనని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షం కారణంగా వచ్చిన వరదలతో గ్రేటర్‌లో లోతట్టు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన రహదారులను వరదలు ముంచేయడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

రోడ్లపై ఎక్కడికక్కడ తీవ్ర ట్రాఫిక్ జాం అయింది. సాయంత్రం విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు 2–3 గంటలపాటు ట్రాఫిక్‌లో ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉప్పల్, మల్కాజిగిరి, బండ్లగూడ, ముషీరాబాద్, కుత్బుల్లాపూర్, బండ్లగూడ, అంబర్‌పేట, హిమాయత్‌నగర్, సైదాబాద్, రాజేంద్రనగర్, గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షంతో ప్రధాన రహదారులు ఏకంగా చెరువులను తలపించాయి. ముసారాంబాగ్ బ్రిడ్జిపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మిగతా 5లో...



# మహిళలకు మన ప్రభుత్వంలో ప్రతిరోజు బతుకమ్మ పండుగే

**- దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం**

**- మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**

**- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**




**తోవ్వ,మహబూబాబాద్ ప్రతినిధి. జులై 18**

మహిళలకు మన ప్రభుత్వం లో ప్రతిరోజు బతుకమ్మ పండుగేఅని,దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ మహిళా ఆర్థిక సాధికారాతే లక్ష్యంగా ముందుకు సాగుతుందనిమహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని యశోద గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, బ్యాంకు లింకేజ్, రుణాలు లోన్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు . మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. మహిళలను కొటీశ్వరుల్ని చేయడమే లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల, బస్సులు, పెట్రోల్ పంపుల నిర్వహణ బాధ్యత, అప్పగించి వారికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో 4 మండల సమాఖ్యలు, 204 గ్రామా సంఘాలు, 5243 స్వయం సహాయక బృందాలకు 55,278 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంకు లింకేజి ద్వారా (3033) గ్రూపులకు 241.58 కోట్ల రూపాయల ఋణాలు మంజూరి (10652) గ్రూపులకు 11.58 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడమైనదని, 2410 ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడమైనదని, 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేయడమైనదని 1 మిల్క్ పార్లరు, మొబైల్ ఫిష్ విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, 1 ఆర్.టి.సి బస్సు మహబూబాబాద్ మండలానికి మంజూరి అయినదని నెలకు రూ. 69,468/- అద్దె సంబంధిత మండల సమాఖ్యకు చెల్లించుట జరుగుతున్నదని, (35,206) స్కూల్ యూనిఫాంలు (241) మంది మహిళా టైలర్లతో కుట్టించడం జరిగిందని, లోన్ బీమా క్రింద (31) క్లెయిమ్ లకు గాను 27.43 లక్షల రూపాయలు మంజూరి చేయడమైనదని, సంఘ సభ్యురాలు ఏదైనా కారణంచే చనిపోయిన ఆమె అప్పు గరిష్టంగా 2.00 లక్షల వరకు మాఫీ చేయబడునని ప్రమాద భీమా క్రింద (4) క్లెయిమ్ కు గాను రూ.40.00 లక్షలు మంజూరి చేయడమైనదని (సంఘ సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోయిన / శాశ్వత అంగవైలక్యం (100%) జరిగితే, రూ.10.00 లక్షల వరకు మంజూరిచేయబడునని అమ్మ ఆదర్శ పాటశాల కమిటి చైర్మన్ గా మహిళా సంఘ సభ్యులను నియమించి (34) స్కూల్లలో 2.98 కోట్ల రూపాయలకు సంబంధించిన నిర్మాణ మరియు నిర్వహణ పనులను అప్పగించడం జరిగిందన్నారు. 14 మార్కెటింగ్ సెంటర్ల ద్వారా రభీ- 2025 సీజన్లో 1.54 లక్షల క్వింటాళ్ళ వడ్లు కొనుగోలు చేయడం ద్వారా 50.84 లక్షల రూపాయలు కమిషన్ పొందడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సరిపడా భోజనం అందించాలి

## నలపరాజు రమేష్

**తొవ్వ, సంస్థాన్ నారాయణపూర్,జూలై 18.బీ**

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రములో బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చాలీచాలని మధ్యాహ్న భోజనం పెడుతున్నారని కొన్ని పత్రికలో రావడంతో శుక్రవారం బి ఆర్ ఎస్ వి, బి ఆర్ ఎస్ వై ఆధ్వర్యంలో తనిఖీ చేసి అక్కడ ఉన్న పాఠశాల ఇంఛార్జి తో మాట్లాడి మరో సారి ఈ విధంగా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలల్లో వేయిల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ తో బాధపడిన విద్యార్థులను ఇప్పటి వరకు పాఠశాలలో అనేక సమస్యలతో మృతి చెందిన విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వం అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం మరిచి కనీసం విద్యాశాఖకు మంత్రి లేక విలవిలలాడిపోతున్న ప్రభుత్వ పాఠశాలలు పట్టింపు లేదన్నారు వెంటనే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి పాఠశాలలో నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నారాయణపురం మండలం యూత్ అధ్యక్షులు అడెపు సురేష్ కుమార్,బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పగిల్ల శ్రీకాంత్, బి ఆర్ ఎస్ మునుగోడు నియోజకవర్గం కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్

**-జాతీయస్థాయి నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో ద్వితీయ స్థానం పొందిన చైతన్య విద్యార్థులు**

**-శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,ఏ జీ ఎం.చేతన్.**



**మహబూబాబాద్,తోవ్వ,జులై 18.**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నేషనల్ స్పేస్ కాంటెస్ట్ లో రిలేటవిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి జాతీయస్థాయి పోటీలకు పంపగా ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా విద్యార్థులను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.విద్యార్థులను ఎస్పీ మెమెంటో పతకాలతో సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ కష్టపడి చదివి ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా నవీకరించుకోవాలన్నారు .తల్లిదండ్రులకు, పుట్టిన నేలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణతో మసలు కుంటే ఎంతటి అనితర సాధ్యమైన పనిని కూడా సులువుగా చేయవచ్చునని హితవు పలికారు.బహుమతి పొందిన విద్యార్థులను ఉపాధ్యాయులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం చేతన్ గార్లు అభినందించారు.అదేవిధంగా స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ విద్యతోపాటు విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుంచే విధంగా పాఠశాలలో నాసా ప్రోగ్రాం ను ఏర్పాటు చేశామని తద్వారా ఎంతోమంది విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహద పడుతున్నామని పాఠశాల చైర్మన్ శ్రీధర్ గారు అన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులను డైరెక్టర్ శ్రీవిద్య గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అక్షయ,సహస్ర,లిఖిత్,వినయ్, ఆవిష్ రామ్,మోక్షిత్, గౌతమ్,శ్రీ వర్ష,దీక్షిత, ఆరాధ్య,చైతన్య,ప్రణవ్ మరియు జైద్ అయాన్ లతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,జోనల్ కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహేనాజ్, ఏవో సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ అజ్మత్ ఖాన్‌కి ఘన సన్మానం

**తొవ్వ : ఇబ్రహీంపట్నం. జూలై 18**

ప్రభుత్వ పాఠశాలఉపాధ్యాయుడుఅజ్మత్ ఖాన్ గారికి గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంచాల స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి సార్ గారు ఉపాద్యాయుల సమక్షంలో శాలువాతో ఘన సన్మానం చేశారు. డాక్టర్ అజ్మత్ ఖాన్ మాట్లాడుతూ తనకు సన్మానం చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి సార్ గారికి మరియు ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియ జేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం,

### అండగా ఉంటాం భూపాల్ నాయక్ టీం,



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 18,**

అనారోగ్యంతో మరణించిన కడారు బక్కయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు భూపాల్ నాయక్ టీం కురవి మండల ఇంచార్జ్ చెన్నబోయిన వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అయ్యగారి పల్లి గ్రామంలో కడారు బక్కయ్య మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాల్ నాయక్ ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు 50 కిలోల బియ్యం అందించినట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో పేదవానికి ఆపద వస్తే ఆదుకునేందుకు భూపాల్ నాయక్ టీం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు విష్ణు నాయక్. కారంపూడి వెంకటేశ్వర్లు. ఎడెల్లి వెంకన్న. మూడు రవి. తేజవత్ రామ్మూర్తి. బానోత్ శంకర్ నాయక్. కందులు దర్గయ్య. జక్కుల నాగన్న. కడారి రవి. కడారి వీరన్న. కడారి వినోద్. కడారి యాకయ్య. తదితరులు ఉన్నారు. పాల్గొన్నారు

## ఆర్థిక ఇబ్బందులతో మరో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

**తొవ్వ : 18 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతినడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చనిపోతున్నానంటూ సూసైడ్ నోట్ రాసి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన బిల్డర్ వెంకటేశ్వర్లు.హైదరాబాద్%-%మీర్‌పేట్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీలో భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటూ రియల్ ఎస్టేట్ బిల్డర్‌గా జీవనం కొనసాగిస్తున్న మర్రి వెంకటేశ్వర్లు(47).రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అయోమయంలో ఉన్న వెంకటేశ్వర్లు.దీంతో ఇంజాపూర్ పరిధిలోని సాయిప్రియ కాలనీలో ఉన్న తన ఫ్లాట్‌లో, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే చనిపోతున్నాని సూసైడ్ నోట్ రాసి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన బిల్డర్ వెంకటేశ్వర్లు.వెంకటేశ్వర్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం

**ఈనెల 23వ తేదీన విద్యాసంస్థల బంద్**

**వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 18,**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఈనెల 23వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని వామపక్షాల విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, పిడిఎస్జియు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జ్యోతిబాస్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే ప్రజాప్రతినిధుల ఇల్లు ముట్టడిస్తామని అన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెలలు గడుస్తున్న పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొన్ని పాఠశాలల్లో కనీసం టాయిలెట్లు కూడా లేకపోవడంతో మహిళా టీచర్లు విద్యార్థినిలు తీవ్ర అసౌకర్యానికి లోన అవుతున్నారని అన్నారు. అనేక సమస్యలతో సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. కొన్ని పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలిపోతాయని విద్యార్థినిల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు పాఠశాలలను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలలు షూస్ మొదలుకొని టైలు, బెల్టు పుస్తకాలు పెన్నులు అన్ని ప్రైవేటు పాఠశాల యజమాన్యం దగ్గరే కొనాలని హుకుం జారీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈనెల 23న విద్యాసంస్థల బంద్ కు ప్రైవేటు పాఠశాలల యజమాన్యం, ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి పిడిఎస్యు జిల్లా నాయకులు ప్రేమ్. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాకేష్. బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలోకి పట్టణవాసులు

**యాదాద్రి జిల్లాబీ రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జులై 18**
చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి రామన్నపేట పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా,బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదిక రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేనివిధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై





ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్సు కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నియామకానికి కృషిచేసిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శిమేడం రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం

# భోజనం వడ్డించకుంటే విధుల్లో నుంచి తొలగిస్తాం

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు ఆదేశాలు
- కేజీబీవీల్లో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.
- ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీ



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 18**
అంగన్వాడి, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకుభోజనం అందించాలని లేనట్లయితే బాధ్యులను విధుల్లో నుంచి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. శుక్రవారం నెల్లికుదురు మండలంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను,రికార్డులను పరిశీలించారు.విద్యార్థినీ, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఫలితాలు, విద్య బోధనలపై పరిశీలన చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ లలో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడం కోసం ఈ క్రింది వినూతన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా1. ఖాన్ అకాడమీ 2. ఫిజిక్స్ వాలా 3. ఐఐటి, నిట్ శిక్షణ తరగతులు 4. సైకిల్ పార్ట్ టెస్టులు (సి పి టి ఎస్)5. న్యూ మెనూ విద్యార్థుల బోధన అభ్యసన కోసం ఐఎఫ్ పి ఎస్ ని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ప్రతి కేజీబీవీ కి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ఆన్లైన్ పాఠలు వినిపించడం జరుగుతుందన్నారు. ప్రతి కేజీబీవీ లో ఉన్నటువంటి రిపేర్లను సరి చేయడం కోసం సివిల్ వర్క్స్ వేగవంతంగా జరుగుతున్నాయని, సివిల్ వర్క్స్ ద్వారా అన్ని కేజీబీవీ లలో అవసరమైన విద్యుత్తు పరికరాలతో పాటు శానిటేషన్ రిపేరు చేయడం జరుగుతుందని, వంటశాలలకు అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలు సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, విద్యార్థులు శారీరక వ్యాయామం చేయడానికి అవసరమైనటువంటి స్పోర్ట్స్ మెటీరియల్ అధునాతనమైనటువంటి డ్యుయల్ డెస్కులు సమకూర్చడం ఈ వసతులన్నీ సద్వినియోగం చేసుకుంటూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో కేజీబీవీలు ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాయి ఈ సంవత్సరం కూడా ప్రథమ స్థానంలో రావడం కోసం ప్రారంభం నుంచే బోధనా అభ్యసన ప్రక్రియలు వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా నెల్లికుదురు కె.జి.బి.వి, ఉన్నత పాతశాలను సందర్శించి స్టోర్ గదిని, సరకుల నిల్వను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. వంట శాలను పరిశీలించి పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. నెల్లికుదురు అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి భోదనను పరిశీలించారు. నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, అనంతరం పి. హెచ్.సి సందర్శించి రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాదులకు తగిన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పేషెంట్ లకు అవసరమయ్యే ల్యాబ్ టెస్టులను చేయించాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి వైద్య రిపోర్టులను సిద్ధం చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చందా నరేష్ ఇన్చార్జి ఎంపీడీవో బానోత్ పద్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత, వైద్యురాలు రమ్య, ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, ఆర్ ఐ ధారా రామకృష్ణ, ఆయా శాఖల ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది

# నర్రి స్వామిని సన్మానించిన హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగన్

**తొవ్వ,జూలై 18. చౌటుప్పల్**
అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగన్ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అఖిల భారతీయ న్యాయవాదుల సంయుక్త ఆదివాక మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి విశిష్ట అతిథిగా పాల్గొన్న సందర్భంగా ముఖ్య అతిథి హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగన్ గారు కేక్ కటింగ్ చేసి అనంతరం న్యాయవాదులకు సన్మాన కార్యక్రమం లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులో ప్రాక్టీస్ చేయుచునే



అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక చైతన్య రావాలని కృషి చేస్తున్న న్యాయవాది నర్రి స్వామిని సన్మానించడం చాలా సంతోషకరం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా న్యాయవాదులకు రక్షణ కల్పించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదిగా ప్రాక్టీస్ లో ఉన్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ రాజు హైకోర్టు న్యాయవాది అంబేద్కర్, నరసింహ, బట్టు సాయి యాదవ్, ప్రవీణ్, తరుణ్, అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు

## బీనగర్‌లో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం

# రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

- సిర్పంగి స్వామి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జులై 18**
ఈనెల 23 24 తేదీల్లో బీబీనగర్ లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 24 తేదీల్లో బీబీనగర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని ఈ సమావేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది సభ్యులతోపాటు జాతీయ కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగయ్య వెంకట్ రాములు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఈ సమావేశాలలో వ్యవసాయ కూలీల సమస్యలు ఉపాధి హామీ చట్టరక్షణ లాంటి సమస్యలతో పాటు పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, మండల నాయకులు చేగురి నగేష్, కొమ్మిడి సత్తిరెడ్డి, పోలపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాసులు



**తొవ్వ, కేసముద్రం ,జూలై 18**
:కేసముద్రం మండలం కల్వల మోడల్ జూనియర్ కళాశాల యందు ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో గవర్నమెంట్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు శుక్రవారం నుంచి గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు నీట్ జేఈఈ క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఫిజిక్స్ వాళ్ళ ఖాన్ అకాడమీ ఆన్లైన్లో ఫ్రీ కోచింగ్ తరగతులు ప్రారంభమైనట్లు ఆయన వివరించారు. బైపిసి విద్యార్థులకు నీటికి సంబంధించిన తరగతులు ఎంపీసీ విద్యార్థులకు జేఈఈ సంబంధించిన తరగతులు ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు ఆన్లైన్లో ప్రారంభం అయినట్లు తెలిపారు. మోడల్ కాలేజీలో రెగ్యులర్గా జరిగే తరగతులతో పాటు ఫ్రీ ఆన్లైన్ తరగతులు ప్రతిరోజు ఇంటర్ బోర్డు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్ ,శ్రీదేవి, దుర్గాప్రసాద్, యాకయ్య ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు

## నాగార్జున స్కూల్‌లో మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ జ్యోతి



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 18**
రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ను ఎంఈఓ జ్యోతి శుక్రవారం సందర్శించారు.పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యానందిచడంలో భాగంగా ఏర్పాటు చేసినా మ్యాథ్స్ ల్యాబ్ ప్రారంరంభించి ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. విదార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి ,అనంత రెడ్డి,నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్ ,ప్రిన్సిపాల్ రేణుక.ఎన్ , ఉపాధ్యాయులు అక్రం,సంధ్య ,చందన స్వప్న,మనీషా, యలక్ష్మి,విజయశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో, ఎస్సైలకు సన్మానం




**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 18**
రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఏ రాములు, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డి నాగరాజు లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ,మాజీ ఉపసర్పంచ్ కోనూర్ కృష్ణ, కోట సుధాకర్, గురుకుశివ, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, మీర్జా అసలం బేగ్, లవణం సాయి, మహమ్మద్ కరీం, పోలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం

### ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్. పర్వీన్ మీనాజ్ బేగం



**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై,18:**
చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని స్థానిక శివాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఇట్టి శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ పర్వీన్ మినాజ్ బేగం గారు మరియు సిబ్బంది భాస్కర్ గారు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ కు మరియు మహిళలకు,సుమారు95 మందికి వైద్య పరీక్షలు చేసి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్వీన్ గారు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పురాతన కాలం నుండి ప్రాచుర్యంలో ఉంది. ఈ మందుల ను వాడటం వలన మానవ శారీరక రుగ్మతలను శాశ్వతంగా నయం చేస్తుందని తెలిపారు. ఆయుర్వేదం వల్ల ఆరోగ్యాన్ని పదికాలాలపాటు పదిలంగా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ శిబిరంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, వరంగంటి కుమారస్వామి, చందుల కృష్ణమూర్తి, తాళ్లపల్లి కొమ్మాలు,వరంగంటి మల్లయ్య, గట్ల కృష్ణ, ముత్యం సాంబయ్య, సిద్ధ కుమారస్వామి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జూలై 18,)**
ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను జిల్లాలో ఉన్న వివిధ భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. ముఖరంపురలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న 38 మంది పిల్లల తల్లిదండ్రులకు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలీం కో సంస్థ ద్వారా గతంలో ప్రత్యేక అవసరాలు ఉన్న భవితా కేంద్రంలోని విద్యార్థుల కోసం క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఇందులో పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్ ఏమిటన్నది గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలున్న 38 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించామని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 1485 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా కొంతమందిని మాత్రమే భవిత కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు వివిధ పద్ధతుల ద్వారా బోధిస్తారని అన్నారు. దీనివల్ల మానసిక దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రతినెలా కొంత ఆర్థిక సహాయం కూడా అందుతుందని, అందువల్ల ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను ఈ కేంద్రాలకు పంపించాలని కోరారు. వారి బాధ్యతను ప్రభుత్వం కూడా తీసుకుంటుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన వారిలో చాలామందికి పరిపూర్ణత వచ్చిందని అన్నారు. వీలైనంత మేర మేనరిక వివాహాలు చేసుకోవద్దని, గర్భిణీగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ స్కాన్ ద్వారా పుట్టబోయే శిశువుల లోపాలను గుర్తించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

**కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ - మహిళల ఆర్థిక సాధికారతకు కట్టుబడి ఉన్నాం**

**మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ బ్యూరో, జూలై 18,**
అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి రైతు వేదికలో పర్లపల్లి, నల్లగొండ మొగిలిపాలెం, పొలంపల్లి గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉత్తర్వు కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని అన్నారు. ఏకకాలంలో రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, రాష్ట్రంలో సుమారు 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాలలో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నామని వివరించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపారం చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తోందని, తద్వారా వారు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 150 స్వయం సహాయక సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 78 వేలకు పైగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

### కంటతడి పెట్టిన రైతు బాలరాజు



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,18:**
ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామం కాంగ్రెస్ గ్రామపార్టీ ఉపాధ్యక్షులు మంచే బాలరాజు అనే రైతు యొక్క ఎద్దు కు ఎర్త్ వైర్ తో కరెంట్ షాక్ తగిలి చనిపోయినది ఆ ఎద్దు చనిపోవడం వల్ల రైతుకు దాదాపుగా రూ 50000 నష్టం జరిగిందని రైతు బాధతో చెబుతున్నాడు ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ వల్ల గతంలో కూడా ఇలాంటి వి జరిగినవి అని గ్రామ ప్రజలు చెబుతున్నారు మరియు గతంలో ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ను ఊరు చివరకు మార్చాలని రైతులందరూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదు అని గ్రామ ప్రజలు అంటున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ను ఊరు చివరకు మార్చాలని కోరుతున్నారు

# గిడ్డంగుల ప్రాముఖ్యత పై రైతులకు శిక్షణ



**జమ్మికుంట, జూలై18:**
జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు గిడ్డంగుల నిర్వహణ ప్రాముఖ్యతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జాతీయమొక్కల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ డా. మరియదాస్ మాట్లాడుతూ... రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర రానప్పుడు అమ్మకోకుండా గోదాముల్లో నిలువ చేసుకోవాలన్నారు. గోదాముల్లో నిల్వ ఉన్న దాన్యం విలువపై 75% బ్యాంకు నుండి రుణం కూడా తీసుకోవచ్చని సూచించారు. మళ్లీ ధాన్యం ధర మార్కెట్లో పెరిగినప్పుడు అమ్ముకొని లాభాలు పొందడానికి వీలుగా ఉంటుందన్నారు. దాన్యం నిలువలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఎలుకలు నివారణ వివరించారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులు విత్తనం పండించిన తర్వాత మార్కెట్ విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు సంఘంగా ఏర్పడి గోదాముల్లో నిల్వచేసుకుని అమ్ముకుంటే రైతుల ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవికీ - ఇతర శాస్త్రవేత్తలు ప్రశాంతి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సుమారు 50మంది మహిళాలు, రైతులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో హుజురాబాద్

# ఏసిపి భర్త మహేష్ బాబు మృతి

**- పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మహేష్**



**హుజురాబాద్, జూలై 18,**
హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పి మహేష్ బాబు (55) శుక్రవారం గుండెపోటు తో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే... డిసిపి మహేష్ హుజురాబాద్ కెసిపి నివాసంలో ఉండగా గుండెపోటుతో ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. గమనించిన సిబ్బంది హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మృతదేహాన్ని కరీంనగర్ లోని వారి ఇంటికి తరలించారు. తన భర్త మృతితో ఏసిపి మాధవి తోపాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తన భర్త మృతితో ఎసిపి మాధవి విలపించిన తీరు చూసి పలువురు కంటతడి పెట్టుకున్నారు. ఎస్సై నుండి ఇద్దరు ఒకేసారి సిఐగా, డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. డి.ఎస్.పి మహేష్ బాబు మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డ్రై డే ఫీవర్ సర్వే





**కొనరావుపేట జూలై.18(**
మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డ్రైడే ఫీవర్ సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి స్ప్రేస్ స్ప్రే చేయించారు మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన చేశారు నీటి నిలువలు లేకుండా ఉండాలని తెలియజేశారు ఫీవర్ ఉన్నవారికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు ఇందులో డా:వేణుమాధవ్ మండల వైద్యాధికారి సూపర్వైజర్ రషీద్ సువర్ణ ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్ పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ ఏఎన్ఎం సరిత ఆశాలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# మిర్యాలగూడలో మహిళా శక్తి సంబురాలు

## చెక్కుల పంపిణి చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ, జులై 18**
శుక్రవారం రోజున మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ వి గార్డెన్స్ నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈసందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని ఋణాల చెక్కుల పంపిణీ లోన్ భీమా ప్రమాద భీమా చెక్కుల పంపిణీ బ్యాంక్ ఋణాలు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ప్రభుత్వం అనడానికి గడిచిన 18 నెలల్లోనే మహిళకు అందించిన సంక్షేమాలు చూస్తే అర్థం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం నిర్మించేందుకు మహిళలను శక్తి వంతులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు అని అన్నారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాల గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళిక. మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు,మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహిళా సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలు, మహిళా సంఘాలకు ఇటుక బట్టీల తయారీ పరిశ్రమలు, మహిళా సంఘాలకు స్కూల్ లు, హాస్టల్ లలో ఫుడ్ భాధ్యతలు, మహిళా సంఘాలకు 21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. ఇక మీద ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల చొప్పున వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం.. మహిళలకు భద్రతగా నిలుస్తున్న టీ సేఫ్ యాప్, తొలి మహిళా కమాండో బృందం టీం శివంగి ఇలా ఎన్నో పథకాలు ఎన్నో సంక్షేమాలు మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అధికారులకు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం



**కామారెడ్డి,జులై 18**
జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి ఇసుక అవసరం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ ఇంజనీరింగ్ శాఖల వారీగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ సంబంధం అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ఇసుక అవసరం అవుతుంది. జిల్లాలో ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆయా శాఖల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కావాల్సిన ఇసుక కోసం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖకు చెందిన ఆన్లైన్ పోర్టర్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖలకు అవసరమైన ఇసుక కోసం పోర్టల్ లో నమోదు చేసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నగేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లూ నేనే..!

(మొదటిపేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే రెండున్నర ఏళ్లలో 41 వేల కొలువులు భర్తీ చేసి లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. “నల్లమల బిడ్డ సీఎం అయినందుకు దుఃఖం వస్తుందా!? 40 ఏళ్ల నుంచి కొట్లాడుతున్న మాదిగ ఉప కులాలకు వర్గీకరణ చేసినందుకు దుఃఖం వస్తోందా!? వర్గీకరణతో ఆ ఉప కులాల బిడ్డలు చాలా మందికి మెడిసిన్‌లో, ఇంజనీరింగ్‌లో సీట్లు వచ్చాయి. వారి కళ్లలో సంతోషం చూశాను. గత ప్రభుత్వంలో ముదిరాజులు చేపలు పట్టుకోవాలి.. మాదిగలు చెప్పులు కుట్టుకోవాలి.. గొల్ల కురుమలు గొర్లు కాయాలనే విధంగా పథకాలు అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల పిల్లలను చదివించాలని.. కలెక్టర్లను చేయాలని.. వారిని డాక్టర్లు, ఇంజనీర్లను చేయడం కోసం పని చేస్తుంది. ఇది మా ప్రభుత్వ విధానం” అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నీరు లేక పాలమూరు ఎడారిగా మారిందని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ కూడా ఉమ్మడి పాలకుల కంటే ఎక్కువ ద్రోహం చేశారని మండిపడ్డారు. రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ, లక్ష కోట్లు ఖర్చు చేసి కూలేశ్వరం కట్టారని విమర్శించారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు ఎన్ని వందల కోట్లు అవసరమైనా డిసెంబర్ 9లోపు మంజూరు చేసి.. రెండున్నరేళ్ల లోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. తాము ఒకే విడతలో 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, కేసీఆర్ తన రెండు హయాముల్లో కలిపి16 వేల కోట్లను కూడా నాలుగు విడతల్లో చేశారని, అవి వడ్డీకి కూడా సరిపోలేదని ఎద్దేవా చేశారు.

**సెల్ఫీలు.. సెల్ఫ్ డబ్బాలు..**

సెల్ఫీలు దిగడం.. సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఆడబిడ్డల కోసం కేటీఆర్ చేసింది ఏమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాము హైటెక్ సిటీ పక్కనే ఉన్న శిల్పారామం వద్ద మూడున్నర ఎకరాల స్థలం కేటాయించి 150 షాపుల్లో మహిళలు తాము తయారు చేసుకునే ఉత్పత్తులను విక్రయించుకునేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. 2035 నాటికి ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణను మార్చాలంటే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని, ఇందిరా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆర్టీసీ బస్సులు కొనివ్వడం, 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యతలు ఇవ్వడం, యూనిఫాంలు కుట్టించడం, రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం అందులో భాగమేనని అన్నారు.

**రెడ్డి బిడ్డ అయి ఉండి బీసీల తరపున పని చేస్తున్నారు: మంత్రి వాకిటి**

వెనకబాటులో ఉన్న వర్గాలకు ఆర్థిక, రాజకీయ, విద్య రంగాల్లో అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీ కులగణన చేశారని, రెడ్డి బిడ్డ అయి ఉండి రేవంత్ రెడ్డి బీసీల తరఫున పనిచేస్తున్నారని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. వరి వేస్తే ఉరి అన్న నాటి నుంచి ఇప్పుడు గిట్టుబాటు ధరతోపాటు బోనస్ ఇస్తున్నామని, పండుగలప్పుడు తినే సోనామసూరి సన్న బియ్యాన్ని ప్రతిరోజు పేదలు తినేందుకు ఇస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 22 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.75 వేల కోట్ల అప్పు చేస్తే కేసీఆర్ ఒక్కరే పదేళ్లలో రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని, పైగా తాము అభివృద్ధి చేస్తుంటే దాన్ని చూడలేక దుఃఖం వస్తోందని వరంగల్ సభలో వ్యాఖ్యానించారని కేసీఆర్‌పై మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. ఎన్నికల ముందు పాలమూరు- రంగారెడ్డిలో ఒక్క మోటార్ ఆన్ చేశారని, కాల్వలు నిర్మించకుండా ప్రచారం పొందేందుకు ప్రయత్నించారని విమర్శించారు. తొమ్మిదేళ్లలో వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, వడ్డీ చెల్లింపులు చేయలేదని, తాము వడ్డీ లేని రుణాలు ఇస్తూ బీమా భద్రత కూడా కల్పిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. వర్గీకరణ చేశామని, 60 వేల ఉద్యోగాలు ఇచ్చి సాధికారత, సమన్యాయంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలో ఆర్థిక, సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చింది కార్ల్ మార్క్స్ అయితే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమర్థంగా అమలు చేస్తున్నది సీఎం రేవంత్ అని ఎంపీ మల్లు రవి అన్నారు.

**రాయలసీమ లిఫ్టును రద్దు చేయండి**

“ఏపీ సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు సీఎంగా ఉన్నప్పుడు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు చేపట్టారు. గతంలో పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నారు. ఇప్పుడు అదే పాలమూరు జిల్లాకు అన్యాయం చేసే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయండి. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి నినాదం ఇచ్చే మీరు ఉదారంగా వ్యవహరించండి. మీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు మీరే అడ్డుపడొద్దు. బాధ్యతగా ఉండి మమ్మల్ని బతకనివ్వండి” అని చంద్రబాబుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ లిఫ్టును రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని, వినకపోతే పోరాటాలు చేస్తామని, అందుకు తాను బాధ్యత తీసుకుంటానని, తమ రక్తంలోనే పోరాటం ఉందని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌లోకి మునిసిపల్ చైర్‌పర్సన్**

జడ్చర్ల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత కాంగ్రెసలో చేరారు. ఆమెతోపాటు బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు లలిత, ఉమాదేవి హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను అల్లుకున్న చెట్ల పొదలు

## వార్తా కథనాలతో నామమాత్రంగా విద్యుత్ అధికారుల స్పందన



**నాగర్ కర్నూల్,జులై 18**
తెలకపల్లి మండలంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్ చుట్టూ పరిసర ప్రాంతాలలో కంపచెట్లు పేరుకుపోవడం, గత కొద్ది రోజులుగా ఆ గ్రామంలో ముళ్ళ పొదల్ల వల్ల విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు వాపోయారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులలో చలనం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. గతంలో వార్తా కథనాలకు కూడా అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని విడి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పరిసర ప్రాంతాలలో ఉన్న ముళ్ళ పొదలను తొలగించి ఈ సమస్య కు పరిష్కారం చూపగలరని ప్రజలు కోరుతున్నారు.

# నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**నాగర్ కర్నూల్,జులై 18**
ఎక్సైజ్ అధికారులు నాటు సారా తయారీ విక్రయాల స్థావరాలపై దాడులు నిర్వహించారు. బెల్లం ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు. కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలోని దొంగల గుట్ట తండా,పోచమ్మ తండా ల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 300 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు . సారా తయారీ విక్రయాల వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అలాగే వంగూర్ మండల కేంద్రంలో సోమ్లా తండా నుండి కోనేటిపురం వరకు బైక్ పై అక్రమంగా సారా రవాణా చేస్తున్న కొర్ర దీప్లా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 14 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

# మంత్రుల ఫోన్లను...

(మొదటిపేజీ తరువాయి)

నీ మీద ఏసీబీ కేసుంది.. నామీదా ఏసీబీ కేసుంది. దమ్ముంటే చర్చిద్దాం రా.. ఎక్కడపెడతావో పెట్టు చర్చ. అసెంబ్లీలో పెడితే మైక్ కట్ చేయకుండా చూడు. జూబ్లీహిల్స్ ప్యాలెసకా, కొండగల్ కోటకా.. ఎక్కడికైనా వస్తాం” అని సవాల్ చేశారు.

**లోకేశ్‌ను కలవలేదు.. కలిస్తే తప్పేంటి?**


“నేను ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేశ్‌ను కలిశానని రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. నేను కలవలేదు. అయినా కలిస్తే తప్పేంటి? బాజాప్తాగా కలుస్తా. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. పక్క రాష్ట్ర మంత్రి, నా తమ్ముడి లాంటివాడు. ఇద్దరం ఫ్రెండ్లీగా ఉంటాం” అని కేటీఆర్ చెప్పారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు, చంద్రబాబుకు తాకట్టు పెట్టారని.. కొడంగల్ ఎత్తిపోతల పథకంలో సగం మంత్రి పొంగులేటికి ధారదత్తం చేశారని ఆరోపించారు. 50సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రాష్ట్రానికి 50పైసలు కూడా తేలేదని.. ఢిల్లీలో చీకట్లో మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడం తప్ప ఏమీ చేయలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎసకు వందసీట్లు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకోసం కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ఒక్కొక్కరిని ఏం చేయాలో రాసిపెడ్తున్నం**

కాంగ్రెస్ గూండాల చేతిలో దాడులకు గురైన బీఆర్‌ఎస్ లీడర్లపై ఉల్టా కేసులు పెట్టి వేధించే చిల్లర పోలీసింగ్ తెలంగాణలో నడుస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇటీవల బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడ్డ హైదరాబాద్‌లోని గౌతంనగర్ కార్పొరేటర్ సునీత భర్త రాముయాదవ్‌ను కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. “చంపేస్తా అని మాజీ మంత్రిని ఒక మాజీ ఎమ్మెల్యే హెచ్చరిస్తే కేసు కాదా? ఇదొక రాష్ట్రం, ఇదో పోలీస్ వ్యవస్థనా? సన్నాసులు, పిరికిపందలు ఈ పోలీసులు! ఒక్కొక్కడి పేరు రాసుకొండి. ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు ఎవడెవడైతే బాగా ఎగురుతడో..! నేను ప్రామిస్ చేస్తున్నా. నెక్స్ట్ టైం కేసీఆర్ చెప్పినా నేను వినను. ఎందుకంటే నేనైతే మంచోడిని కాదు. మళ్లీ మా టైం వస్తది. బానిసల్లా పనిచేస్తున్న అధికారులకు చెబుతున్నా.. మా ప్రభుత్వం వచ్చినంక మిమ్మల్ని ఒక్కొక్కర్ని ఏం చేయాలో రాసి పెడ్తున్నం. చేసి చూపెడతాం” అని పోలీసులను హెచ్చరించారు. హైదరాబాద్‌లో ఒక్క సీటు రాలేదన్న కోపంతో ఇక్కడి ప్రజలపై కాంగ్రెస్ ప్రభు త్వం పగబట్టిందని.. రౌడీయిజం, గుండాగిరితో శాంతియుత వాతావరణం చెడగొట్టాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. మల్కాజిగిరిలో పిచ్చి కుక్కలు ఎక్కువయ్యాయని, ఎవరైనా మల్కాజిగిరి చౌరస్తాకు గుండాలతో వచ్చి గంటసేపు ట్రాఫిక్ జామ్ చేసి చిల్లర రాజకీయం చేస్తారా అని మండి పడ్డారు. కాంగ్రెస్‌లోకి రాలేదన్న అసహనంతోనే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు.

# కుక్కల దాడిలో బాలుడు మృతి

– పుట్టినరోజు మరుసటి రోజే దుర్ఘటన – మెదక్ జిల్లా శివంపేటలో ఘటన



**సంగారెడ్డి, జులై 18**
కుక్కల దాడిలో బాలుడు మృతి చెందినఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని రూప తండాలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. రూప్ల తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం. నితున్ (3) ఇంటి సమీపంలో ఉన్న కిరాణం షాప్ కు కుర్ కూరే కొనుక్కోవడానికి వెళుతుండగా విధికుక్కలు బాలుడుపై దాడి చెయడంతో గమనించిన తండవాసులు కుక్కలను తరిమికొట్టే ప్రయత్నం చేసిన తలకు మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. శరీరమంతా ఇన్ఫెక్షన్ సోకి దద్దుర్లు వచ్చాయి. డాక్టర్లు చికిత్స చేసిన లాభం లేకుండా పోయింది. మృతి చెందిన బాలుడుని మార్చరికి తరలించారు. మృతి చెందిన బాలుడు నితున్ జన్మదిన వేడుకలు నిన్న గురువారం జరిగాయి. ఈరోజు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, తాండవాసులు శోకసముద్రంలో మునిగిపోయరు.

# కుండపోత..

(మొదటిపేజీ తరువాయి)

బేగంపేట మయూరి మార్గ్‌లోని, కుత్బుల్లాపూర్ వాజ్‌పేయినగర్‌లో పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. గచ్చిబౌలి పోలీస్ కమిషనరేట్ ఎదురుగా ప్రిన్స్‌టన్ మాల్ ఎదురుగా రోడ్డుపై నడుము లోతు వర్షపు నీరు నిలిచిపోవడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఐటీ కారిడార్‌లో విధులు ముగించుకొని వెళ్లాల్సిన ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. 30-45 నిమిషాల పట్టే మార్గంలో గంటన్నర నుంచి రెండు గంటల సమయం పట్టింది. ఐటీ కారిడార్ నుంచి కోర్ సిటీ వెళ్లే మార్గాలైన జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, బేగంపేట, సికింద్రాబాద్, చాదర్‌ఘాట్- మలక్‌పేట, ఆరాంఘర్, చాంద్రాయణగుట్ట ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నాలాలు నిండుకుండల్లా ప్రవహిస్తుండటంతో వాటి సమీప ప్రాంతాలు, లోతట్లు ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ నాలా పరిధిలోని ప్రాంతాలు నీట మునిగాయి. షోరూంలు, ఇళ్లలోకి నాలుగు అడుగుల మేర నీళ్లు చేరాయి. వరద నీటిలో చిక్కుకున్న వారిని హైడ్రా విపత్తు స్పందన బృందాలు (డీఆర్‌ఎఫ్) బోట్లలో బయటకు తీసుకువచ్చాయి. ముంపు ముప్పుపై ఫిర్యాదుల నేపథ్యంలో ప్యాట్నీ నాలాపై ఆక్రమణలను ఇటీవల హైడ్రా తొలగించింది. ఓ ఇంటి యజమాని అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయని హైడ్రా వర్గాలు చెబుతున్నాయి. ఇదే ముంపునకు కారణమని పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్యాట్నీ ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బోటులో తిరిగి సహాయక చర్యలను పర్యవేక్షించారు. కాగా, భారీ వర్షంతో రోడ్లపై ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాం కావడంతో జనం మెట్రో రైళ్లలో ఎక్కేందుకు ఎగబడ్డారు. దీంతో రైళ్లన్నీ కిటకిటలాడాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనూ పలు ప్రాంతాల్లో శుక్రవారం తెల్లవారు జాము నుంచే కుండపోతగా వర్షాలు కురిశాయి. 24 గంటల్లో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి వెల్జాలలో అత్యధికంగా 150మి.మీ వర్షపాతం నమోదైంది.

**270 ఫీడర్లలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం**

భారీ వర్షం కారణంగా గ్రేటర్‌లోని 270 ఫీడర్ల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. అయితే 200 ఫీడర్ల పరిధిలో 30 నిమిషాల్లో విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించినట్లు టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. దక్షిణ డిస్కం టోల్‌ఫ్రీ నెంబర్ 1912తో పాటు సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షం కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రావాల్సిన పలు విమాన సర్వీసులను దారి మళ్లించారు. రాంచి నుంచి రావాల్సిన ఐఎక్స్ 2674 విమానం, గోవా నుంచి రావాల్సిన ఇండిగో 6ఈ117 విమానాలను సైతం వైజాగ్‌కు మళ్లించారు. ఢిల్లీ నుంచి రావాల్సిన ఎయిరిండియా 2519 విమానాన్ని బెంగుళూరుకు మళ్లించారు.


**గోడకూలి మహిళ మృతి..**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లో భారీ వర్షానికి గోడ కూలి ఓ మహిళ మృతి చెందారు. నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం కొత్తూరు తండాకు చెందిన రమావత్ లక్ష్మి కుటుంబం.. నాదర్‌గుల్‌లోని ఎంవీఎసఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వెనుక ఉన్న ఎల్ఆర్ ఎన్‌క్లేవ్ వెంచర్ ప్రహరీని ఆనుకొని గుడిసె వేసుకొని నివాసం ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి లక్ష్మి గుడిసెలో నిద్రిస్తుండగా గోడకూలి ఆమెపై పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.

**అప్రమత్తంగా ఉండండి: సీఎం**

హైదరాబాద్‌లో భారీ వర్షం నేపథ్యంలో అధికారులు అ?ప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, జలమండలి, విద్యుత్తు, పోలీసు శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# 21న నాగర్ కర్నూల్ కు మందకృష్ణ మాదిగ



**నాగర్ కర్నూల్,జులై 18**
నాగర్ కర్నూలు కు ఈ నెల 21వ తేదీన ఎమ్మార్పియిస్. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జాగ్జీవన్ రామ్ భవనంలో జరిగే చేయూత పెన్షన్ దారుల సన్నాహక సమావేశంలో మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# గోదావరిపై.. (మొదటిపేజీ తరువాయి)

ఆ తర్వాతే, ఇద్దరు సీఎంల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమస్యలపై ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి చర్చించుకుంటామంటే బీఆర్‌ఎసకు ఎందుకు అభ్యంతరం” అని ఆయన మండిపడ్డారు. ఈ ప్రక్రియలో కేంద్రం ఒక సంధానకర్తగా మాత్రమే వ్యవహరించింది తప్ప తీర్పు ఇవ్వడానికి సమావేశం ఏర్పాటు చేయలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏ ఒక్క రాష్ట్రానికో అన్యాయం చేసేలా కేంద్రం వ్యవహరించబోదని ఆయన చెప్పారు. జలవివాదాలను పరిష్కరించుకునేందుకు ఇద్దరు సీఎంలు చర్చలు జరపడం సంతోషకరమన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

శనివారం తేదీ: 19-07-25

తొవ్వ

www.thovva "e"paper.com

## మీటింగ్ కి వస్తే కూలీ ఇస్తామని ...కూడు కూడా పెట్టలేదు

**తొవ్వ డెస్క్ , జులై 18 :**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలులో జరిగిన సీఎం కార్యక్రమానికి కొంతమంది మహిళలకు, చిన్నారులకు కూలి ఇస్తామని తీసుకొని వచ్చి కూడు కూడా పెట్టలేదని బాధిత మహిళలు ఆరోపించారు. శుక్రవారం



సాయంత్రం కొల్లాపూర్ పట్టణంలోని మొబైల్ క్యాంటీన్ వద్ద ఆకలితో తల్లడిల్లుతున్న చిన్నారులను మహిళలను నమస్తే తెలంగాణ ఆరా తీసింది. సీఎం కార్యక్రమంలో కోలాటం వేసేందుకు పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామం నుంచి అధికార పార్టీ నాయకులు మీటింగ్ వద్దకు తీసుకొని వచ్చారు. కానీ మధ్యాహ్నం భోజనం పెట్టించలేదన్నారు. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని వారు వాపోయారు. చిన్నారులు ఆకలితో అలమటించినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లో ఓడిపోయి ఆత్మహత్య చేసుకున్న బీటెక్ విద్యార్థి

తొవ్వ,గార్ల జూలై 18బీ
బెట్టింగ్ యాపులో డబ్బులు పోగొట్టుకుని తల్లిదండ్రులు ఏమంటారో అని ఆత్మహత్య చేసుకున్న ఘటన గార్ల మండలంలోని పుల్లూరు గ్రామం సూర్యతాండలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెలితే మెదక్ జిల్లా నర్సాపూర్లో ఓ ప్రయివేట్ కళాశాలలో బిటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తరుణ్(20) బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య



చేసుకున్నాడు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం తరుణ్ ఆన్లైన్ బెట్టింగులో డబ్బులు పోగొట్టుకున్నట్టు వారు మందలిస్తారేమో అనే భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలిపారు. ఆన్లైన్ మోసలపై, ఆన్లైన్ బెట్టింగులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నెల్లికుదురు ఎంపీడీవో గా సింగారపు కుమార్

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 18:**
ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా మండల కేంద్రంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న బాలరాజు బదిలీపై వెళ్లడంతో నూతనంగా ఖమ్మం రూరల్ మండలంలో విధులు నిర్వహించిన సింగారపు కుమార్ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విధులల్లో చేరారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న



సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకలవ్య గురుకుల పాఠశాల ఘటన పై స్పందించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్....

తొవ్వ ,ప్రతినిధి జులై 18:
మహబూబాబాద్ జిల్లా బయ్యారం నామాలపాడు ఏకలవ్య గురుకుల పాఠశాల ఘటన పై స్పందించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్అసభ్యకరంగా ప్రవర్తించిన ఏకలవ్య గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని గురుకులాల సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడిన డాక్టర్ వివేక్ ... మూడు రోజుల్లో సస్పెండ్ చేస్తామని హామీఇచ్చిన విద్యాశాఖ అధికారులు అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలగించకపోతే గురుకులాల సెక్రటేరియట్ ముట్టడి చేస్తామని హెచ్చరించిక.






## ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానం

, **జిల్లా ఇంచార్జ్ సంక్షేమ శాఖ అధికారి శిరీష**

**,తొవ్వ మహబూబాబాద్, జూలై. 18**
మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫొటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనలను , జిల్లా పరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో http://wdsc.telangana.gov.in నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



## ఖానాపురంలో పద్య పఠన నైపుణ్య పోటీలు...

తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, జూలై 18:
మహాకవిదాశరధికృష్ణమాచార్య శత జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ %ూూూ% వరంగల్ జిల్లా శాఖ, రాధాకృష్ణ సాహితీ వేదిక వరంగల్ వారు సంయుక్తంగా వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లల్లో పద్యపఠన నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఖానాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పిల్లలకు పద్య పఠణ పోటీలు నిర్వహించారు దానిలో వివిధ పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు, విజేతలకు బహుమతులు అందచేశారు, ఈ కార్యక్రమంలో జడ్ పి హెచ్ యస్ దభీర్ పేట పాఠశాల పిల్లలు %దీ%. కార్తీక్, %జు%. అక్షయ, %దీ%. చిత్ర, %ణ%. రచన, %ణ%.సాయిప్రియ %దీ%. రాజేశ్వరీ పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారని కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ల్యాద లింగమూర్తి తెలిపారుఈ కార్యక్రమంలో ఖానాపూర్ పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీమతి విజయ, గుండు సరిత తెలుగు ఉధ్యాయులు శ్రీ బేరే సుధాకర్ పాలుగొన్నారు.





## మండలనూతన ఎంపీడీవో గా బాధ్యత లు చేపట్టిన రాధిక

**తొవ్వ, నర్సింహులపేట, జూలై 18**

నర్సింహులపేట మండల నూతన ఎంపీడీవో గా రాధిక శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.. ఇక్కడ ఎంపీడీవో గా పని చేస్తున్న కిన్నెర యాకయ్య చిన్న గూడూరు మండలం లో ఎంపీడీవో విధుల్లో చేరారు. చిన్న గూడూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కిన్నెర యాకయ్య అంతకుముందు చిన్న గూడూరులో మండల పంచాయతీ అధికారిగా పనిచేశారు. అక్కడ నుండి నరసింహుల పేట మండల ఎంపీఓగా విధుల్లో చేరి ప్రమోషన్పొందారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యత లు చేపట్టిన ఆమె మాట్లాడుతూ... మండల ప్రజల సమస్యలు స్వయంగా తెలుపాలని, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, మండల అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు.



## 317, 34 సర్వే నెంబర్లలో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలి

### జిల్లా కలెక్టర్ కు సిపిఎం మండల కార్యదర్శి వినతి

తొవ్వ, నెల్లికుదురు, జూలై 18 :
మండల కేంద్రంలోని 317, 34 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమంగా కబ్జా చేసి సాగు చేస్తున్నారని తక్షణమే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు కోరారు. శుక్రవారం ఆకస్మిక ప్రతానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వ



పాఠశాలలో ఆయనను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం మండల కార్యదర్శి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 317 సర్వే నెంబర్ లో గతంలో మండల జర్నలిస్టులకు కేటాయించడం జరిగిందని, దానిని అప్పటి పాలకులు అధికారులతో కుమ్మక్కై క్రయవిక్రయాలు చేశారని, తక్షణమే భూమిని సర్వే చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరు చేయాలని విన్నవించామన్నారు. అంతేకాకుండా పలు ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలని కోరమన్నారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ మంత్రుల ఫోన్లు ట్యాపింగ్

### బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**
సీఎం రేవంత్‌రెడ్డి తన టీమ్ మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.



**లోకేష్‌ను కలిస్తే తప్పేంటీ?..**
ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? అని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. లోకేష్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని.. లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. రేవంత్ పిరికి సన్నాసని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని సెటైరికల్ పంచ్ వేశారు.

**మరో ఉద్యమం తప్పదు...**
బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నడని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## విద్యార్థులకు టై బెల్టు పంపిణీ



**తొవ్వ, నర్సింహులపేట, జులై 18:**
మండల కేంద్రంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేట మల్లయ్య తన తల్లి-దండ్రులు బేతమల్ల వెంకటయ్య- భద్రమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులకు టై,బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యతోనే పేదరికం జయించవచ్చని క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి వారి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామ్మోహన్ రావు, ఎల్లారెడ్డి, పిఆర్టియు సంఘం అధ్యక్షుడు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, మైపాల్, భాగ్యమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## రెండు చోట్ల ఏకకాలంలో ఏసీబీ దాడులు..

### అడ్డంగా బుక్కైన ఇద్దరు అధికారులు...



**తొవ్వ ,మంచిర్యాల ,జులై 17:**
మంచిర్యాల జిల్లాలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఒకేసారి రెండు చోట్ల నిర్వహించిన దాడుల్లో ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడడం కలకలం రేపింది. జిల్లా కేంద్రంలో కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కాడు. అదే రోజున బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను ఓ మహిళ వద్ద నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, బెల్లంపల్లికి చెందిన నరాల శంకర్ అనే బిల్డింగ్ వర్కర్ గత సంవత్సరం మృతి చెందగా, అతనికి ఉన్న లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ డబ్బులు పొందేందుకు భార్య మీసేవలో దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు బెల్లంపల్లి లేబర్ ఆఫీసులో సహాయం కోరగా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య రూ.40 వేలు లంచం డిమాండ్ చేసినట్లు బాధితురాలు ఏసీబీకి ఫిర్యాదు చేసింది. తరువాత బెల్లంపల్లి పబ్లిక్ గార్డెన్ వద్ద ఆ మహిళ నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిబ్బంది సుకన్యను పట్టుకున్నారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ ఈ వివరాలను మీడియాకు తెలిపారు.

## శిథిలవస్థలో ఉన్న అంగనవాడి స్కూలును పరిశీలించిన అధికారులు

**తొవ్వ వార్త ఎఫెక్ట్ ...**

**తొవ్వ ,ప్రతినిధి ,కొత్త గూడా ,జులై 17:**
అంధకారంలో అంగన్వాడి కేంద్రం భవనం ,చుట్టూ ఆక్రమణ జరుగుతున్న అనే శీర్షికన తొవ్వ దినపత్రిక లో ప్రచురించిన వార్తకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించారు . వెంటనే అధికారుల తో మాట్లాడి శిథలవస్థలో ఉన్న అంగనవాడి స్కూలు ని సందర్శించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు శుక్రవారం సిడిపిఓ. కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్వెల్లి స్కూల్ ఆవరణం సందర్శించారు

# తొవ్వ
స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ తహశీల్దార్‌పై కేసు నమోదు

తొవ్వ  డెస్క్ జులై 18:
సిద్ధిపేట జిల్లా ములుగు మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ యెలగందుల భవాని పై అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదుదారుని బంధువు పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాన్ని జారీ చేయడానికై వేసిన దరఖాస్తును ప్రాసెస్ చేయాలంటే రూ.2,00,000/- లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారుని నుంచి ఈ మేరకు సమాచారాన్ని అందుకున్న అనంతరం ACB అధికారులు విచారణ చేపట్టి యెలగందుల భవానిపై కేసు నమోదు చేశారు.




శనివారం, తేదీ 19-07-25, WWW THOVVA E PAPER





# రైతుల నీటి కష్టం పై ఎర్రబెల్లి 15 కి.మీ పాదయాత్ర

మాదాపురం దంతాల తండా నుంచి ఈరవెన్నుకు కాలినడకన వెళ్లిన మాజీ మంత్రి
వారం రోజుల్లో నీళ్లివ్వకపోతే సీఎం ఇంటి ముందు కూర్చుంట
రేవంత్ సర్కారు తీరుపై దయాకర్ రావు ఫైర్

**తొవ్వ,పాలకుర్తి,జూలై 18:**
వానలు లేక గోదావరి జలాలు రాక సాగునీటి కోసం పాలకుర్తి నియోజకవర్గంలోని రైతాంగం అరిగోస పడుతున్నారేవంత్ సర్కారు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్  రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో గోదావరినీళ్లు విడుదల చేయకపోతే సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నాకు దిగుతానని ఆయన హెచ్చ రించారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని మాదాపురం దంతాల తండా నుంచి పాలకుర్తి మం డలంలోని శాతాపురం, ఈరవెన్ను వరకు రైతులు,బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి దేవాదుల కాల్వల వెంట పాదయాత్రగా వెళ్లారు. రైతులు, కూలీలను కలిసి ముచ్చటించారు. రైతులు సాగునీటి కోసం పడు తున్న ఇబ్బందులను ఎర్రబెల్లికి చెప్పుకొన్నారు. రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాతాపురం క్రాస్ రోడ్డు వద్ద రైతులను ఉద్దేశించి మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో పాలకుర్తి నియో జకవర్గంతో పాటు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నదన్నారు. రైతులు వద్దు అనేంత వరకు గోదావరి జలాలతో చెరువులు నింపానని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో చెరువులు మత్తళ్లు

# రైతుల నీటి కష్టం పై ఎర్రబెల్లి 15 కి.మీ పాదయాత్ర

దూకాయన్నారు. కాల్వలు లేకున్నా చెరువులు నింపిన ఘనత కేసీఆర్కే





దక్కిందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో చెరువులు నింపడంలో సీఎం రేవంత్రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకుప్రణాళిక లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులు కష్టాలు మొదలయ్యాయని, నీటిని విడుదలచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం వల్లే రైతుల పంటలు ఎండిపోతున్నాయని మండిప డ్డారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు మాటలు తప్ప చేతలు సాధ్యం కావడం లేదన్నారు. అబద్ధపు మాటలు, 420 హామీలతో రేవంత్రెడ్డి అధికారంలోకి వచ్చాడన్నారు. మోసపు మాటలతో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు మోసపోయా రన్నారు. పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, అరె స్టులు చేసినా ముఖ్యమంత్రి ఇంటి ముందు ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తనకు రాజకీ యాలు ముఖ్యం కాదని రైతుల సమస్యలే ముఖ్యమని చెప్పారు. పాలకుర్తి, చెన్నూరు, ఉప్పుగల్లు రిజ ర్వాయర్లను పూర్తి చేసి రైతులను

ఆదుకోవాలన్నారు. నిధులున్నా ఎందుకు రిజర్వాయర్ పనులు కావడం లేదని ఎర్రబెల్లి ప్రశ్నించారు. నవాబ్ పేట రిజర్వాయర్ నింపి దేవరుప్పుల మండల రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని కోరారు. కాగా పాదయాత్రకుప్రజలు, రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. రైతులు తమ బాధలను ఎర్ర బెల్లికి





వివరించారు. తప్పు జరిగిందని ఇక ముందు జర గదని భవిష్యత్ అంతాబి ఆర్ ఎస్ దే అని రైతులుకు ఎర్రబె ల్లి భరోసానిచ్చారు. ఉదయం 8 గంటలకు మొదలైన పాదయాత్ర 15 కిలోమీటర్ల మేర కొనసాగి12 గంటలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో పల్లా సుందర్ రాంరెడ్డి, వీరారెడ్డి అశోక్ రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, ఏల సుందర్, బస్వ మల్లేశం,కొల్లూరు సోమయ్య, ధరావత్ రాంసింగ్, కోతి ప్రవీణ్, వంగ అర్జున్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్, పసునూరి నవీన్,ఈదూరు ఐలయ్య, సింద్ రామోజీ, మూనవత్ నర్సింహనాయక్, మడికొండ ఎల్లయ్య, ధరావత్ గాంధీనాయక్, మాజీ జడ్పీటీసీలు పుస్కూరి శ్రీని వాసరావు, మంగళంపల్లి శ్రీనివాస్, శ్రీరాం సుధీర్ కుమార్, రంగు కుమార్, మాజీ ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, జినుగు అనిమిరెడ్డి, వి. రాంచంద్రయ్య శర్మ, పేరం రాము, ఎలికట్టె సోమన్న, కుర్ర శ్రీని వాస్, కొల్లూరు సోమయ్య, మాచర్ల ఎల్లయ్య, కారు పోతుల వేణు, శ్యామకూరి ఐలయ్య, రామిని శ్రీని వాస్తో పాటు పాటు అన్ని గ్రామాల

# ఏకరూప టీ షర్ట్స్ టై బెల్ట్ లు , విద్యా సామాగ్రి పంపిణీ.

**తొవ్వ ప్రతినిధి , జులై 18:**



తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్పూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్.సొసైటీ వీరశెట్టి వినోద్ సోమిరెడ్డిశ్వేత,సామ ఉమల సహకారంతో కురవి మండలం కొత్తూరు సి ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ ,టై బెల్ట్ లు విద్యా సామాగ్రి విద్యార్థుల కు పంపిణీ చేశారు ఈ కార్యక్రమనికి సభాధ్యక్షులు సింగం మనోహర్ మనోహర్ మాట్లాడుతూ స్పూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే



పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.స్పూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేపేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ఉండాలనె ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలొ చదివే విద్యార్థులు ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్ మరియు టై బెల్ట్ లు అందివ్వడం జరగింది అని అన్నారు ఈ కార్యక్రమము లో స్పూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి వీరన్న, స్పూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు, వీరిశెట్టి వినోద్,సామ వినోద్ పాఠశాల ఉపాధ్యాయలు. అమితాబ్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాంపల్లి సునీత, కృష్ణా రెడ్డి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

తొవ్వ

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి....



తొవ్వ ,పాలకుర్తి ,జులై 18:
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం చెర్లపాలెం-గోపాలగిరి ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు ముందుగా గ్రామానికి చేరుకోగానే .. గ్రామ ప్రజల ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాలు నా రెండు కండ్లు లాంటివి. నా జీవితానికి, రాజకీయ ప్రస్థానానికి బీజం పడిన ప్రదేశాలు ఇవే. ఐదు తరాలుగా మా హనుమాండ్ల కుటుంబం ఈ ప్రాంతానికి సేవలందిస్తోంది. ఈ సేవా పథం ఇకపై మరింత



శక్తిగా కొనసాగుతుంది అని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు..నా సొంత గ్రామమైన చెర్లపాలెం, గోపాలగిరి కి రావడం ఎంతో గర్వకారణం. మన గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం. ఇందుకోసం నా కోడలు ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారి సహకారంతో సమష్టిగా పనిచేద్దాం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మనందరిమీద ఉన్న బాధ్యత అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు, స్థానిక సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..

**యూరియా, ఫర్టిలైజర్స్, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు, జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు**

**తొవ్వ , ప్రతినిధి జులై 18:**
యూరియా, ఫర్టిలైజర్స్, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు,జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మండల విస్తరణ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు అమలుపై శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే కార్యక్రమాలు పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతు భరోసా,మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు ,పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి యూరియా, డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, తదితర ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు, రాజు, జావిద్ ఖాన్, టెక్నికల్ ఏ డి ఏ మురళి, ఏడిఏ విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత ఇంటి వాస్తు మార్పులు ..

తొవ్వ ,ప్రతినిధి ,జులై 18:



ఎమ్మెల్సీ కవిత ఇంటిలో వాస్తు మార్పులు..ఆ సిద్ధాంతి చెప్పినట్లే! జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం రాజకీయాల్లో ముందడుగు వేసేందుకు కవిత వాస్తును నమ్ముకున్నట్టు తెలుస్తుంది . ఇందులో భాగంగానే బంజారాహిల్స్ ఇంటిలో వాస్తు మార్పులు చేస్తున్నారు. 2018లో ఇష్టపడి సొంత ఇంటిని నిర్మించుకున్న కవిత.. ఆ తర్వాత వరుసగా సమస్యల్లో చిక్కుకున్నారు . దీంతో ప్రముఖ సిద్ధాంతి సూచనలమేరకు ఇంటి నిర్మాణంలో కీలక మార్పులు చేస్తున్నారట.దీనిలో భాగంగా ఆమెకు రాజకీయ మహర్దశ యోగం ఉన్నట్టు సమాచారం ,సిద్ధాంతి సూచనల మేరకు ఇటీవల జరుగుతున్న పరిణామాల్లో రాష్ట్ర రాజకీయాల్లో కవిత గట్టి ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అధికార కాంగ్రెస్ ,ప్రతిపక్ష బి ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీలను ఇరుకున పెడుతుంది


# మనుకోటకు మహర్దశ .....

**మహబూబాబాద్ లో వర్క్ షాప్ ఏర్పాటుకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్**

**ఫలించిన యూనియన్ నాయకుల విజ్ఞప్తి , యంపి బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ చొరవ**

తొవ్వ ,మహబూబాబాద్ ,ప్రతినిధి ,జులై 178





दक्षिण मध्य रेलवे
SOUTH CENTRAL RAILWAY
प्रधान कार्यालय / Headquarters Office
यांत्रिक विभाग/ / Mechanical Department
रेल निलयम / Rail Nilayam
सिकंदराबाद / Secunderabad-500 003

No. M.111.304PWP 2025-26 Date: 17.07.2025

The Divisional Railway Manager,
SC Division.

Sub: Infrastructure Planning – Acquisition of Land for Mega Coaching and Freight Maintenance Depots.

A meeting was held on 25.06.2025 at the Samanvay Conference Hall in the presence of DRM/HYB, DRM/SC, PCOM, and PCME, along with the General Manager, to deliberate on infrastructure requirements for the maintenance of coaching and freight stock, in view of the current and projected traffic growth over South Central Railway.

It was envisaged to establish Mega Coaching Depots at Jukal (HYB Division) and Pakala (GTL Division), along with a Vande Bharat maintenance facility at CHZ (M/s HCL area).

Furthermore, the sanctioned Umbrella Work for the creation of a Mega Freight Maintenance Depot (PB No. 418/NR/25-26, ₹908.15 Cr) was discussed, and it was agreed to propose this facility between Warangal and Mahabubabad. In this regard, layout plans for both the Mega Coaching and Mega Freight Depots have been prepared to assess the land requirement and budgetary implications. The same are enclosed herewith for your kind reference.

You are requested to initiate land acquisition and submit an abstract estimate as per the proposed layout of the Mega Freight Maintenance Facility, which requires approximately 300 acres of land to accommodate the POH Workshop, ROH Depot and Freight Examination Facilities.

The proposal may be submitted to Headquarters for further processing.

Encl: Layout of Mega Freight Maintenance Facilities.

(Hemsingh B)
CRSE/Chg./SCR
For PCME/SCR



మనుకోటకు మహర్దశ .... రాబోతుంది ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువత కు ఉపాధి అదేవిధంగా చిన్న కర్మాగారం కావాలని ఎదురుచూపులకు , రైల్వే మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ ఆవుల యుగేందర్ యాదవ్. విజ్ఞప్తులకు యంపి బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ చొరవ చూపడం తో మహబూబాబాద్ లో వర్క్ షాప్ ఏర్పాటుకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు గురువారం తెలంగాణ లో పర్యటించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తక్షణమే స్పందించి 908 కోట్లు మంజూరు.చేశారు వందేభారత్ మెగా మెయిటేనేన్స్ డిపోPOH & ROHవర్క్ షాపు ఏర్పాటుకుచేస్తునట్లు ప్రకటన వెలువరించారు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 300 ఎకరాల స్థలసేకరణ పూర్తిచేస్తే, తక్షణమే అందజేస్తే పనులు ప్రారంభిస్తామని దక్షిణా మధ్య రైల్వే ప్రకటించింది .